

# ఆనాటి మెరుపు

పెద్దిభొట్ల సుబ్బరామయ్య

ఎట్టకేలకు దాదాపు రెండు గంటల నా అన్వేషణ ఫలించినట్టున్నది. ఒక షాపుముందు మెట్లమీద కూర్చుని బీడీయో, సిగరెట్టో ఏదో కాలుస్తూ కూర్చున్న నడి వయసు వ్యక్తి ఒకడు నేను చెప్పిన వివరాలన్నీ విని, నే నెవరో ఏమిటో వగైరా వివరాలన్నీ సేకరించి, రకరకాల ప్రశ్నలు వేసి చివరకు ఉన్నట్టుండి లేచి చేతిలోని అవశేషాన్ని అవతల పారేసి కొంచెం గౌరవంగానే "మీరు వాకబు చేస్తున్నది మా అమ్మను గురించేనాండీ!" అన్నాడు.

'అమ్మయ్య' అనుకున్నాను నేను తృప్తిగా.

దాదాపు అయిదారేళ్ల క్రిందట ఒక దూరపు బంధువూ, మిత్రుడూ ఒకాయన యాదృచ్ఛికంగా ఒక ప్రయాణంలో కలుసుకుని మాటల సందర్భంలో సత్యవతి అనే జీవి అప్పటికి ఇంకా బతికే ఉందనీ, మరింకెంతకాలం ఖాయంగా బ్రతికి ఉంటుందో చెప్పలేమనీ, పరిస్థితి బొత్తిగా బాగులేదనీ, దానిక్కారణం ఆమె గడపవలసివచ్చిన దుర్భర కష్టమయ జీవితమే అనీ కొన్ని వివరాలు చెప్పాడు. ఇప్పుడు అజ దొరికింది ఇంత అన్వేషణ సాగించి ఇంత కష్టపడ్డ తర్వాత ...

నాకు తెలిసిన నాటికీ, ఈనాటికీ ఆ ప్రాంతంలో వచ్చిన మార్పు చాలా దారుణం. అప్పుడు ఈ ఎదురుగా ఒక మంచి పార్కు ఉండేది. ఆ ప్రక్కనే ఒక సర్కారీ స్కూలు ... ఈ పేటలో అప్పటికి అతి అధునాతనమని పేరు పొందిన ఒకానొక భవంతి ఇప్పుడు పెద్దపెద్ద ఆధునిక కట్టడాల మధ్య బిక్కచచ్చి చిక్కిపోయి దీనంగా ఉంది. ఆపైన ఉండిన అతిపెద్ద ఆవరణలో ఒక సెకండరీ స్కూలు ... ఇప్పుడా ఖాళీ స్థలమంతా కాంప్లెక్సులకు పోగా అవశేషమాత్రంగా ఆ స్కూలు భవంతి మాత్రం నిలబడి ఉంది. ఈ ఇల్లు ఉండిన స్థలం చాలా పెద్దది. ముందు పెంకుటి వసారా ఇల్లు ... వెనక పెద్ద పెరటిలో లెక్కలేనన్ని కరివేపాకు చెట్లు ... మరికొన్ని మామిడిచెట్లు ... అంతా పెద్ద వనంలా ఉండేది. ఇప్పుడా స్థలమంతా ముక్కలు ముక్కలై అమ్ముడుపోయి కట్టడాల మయమైపోయింది. అన్నీ షాపులూ ... ఆఫీసులూ ... ఒకపక్కనుంచి సన్నని పీలిక ఒకటి నడిచి వెళ్లేందుకు మిగిలింది.

అతడు అటువైపు నడిచాడు. లోపలికి అతని వెంట నేనూ నడిచాను. గాలి లేదు. అటూ ఇటూ జైలు గోడల్లా ఎత్తయిన గోడలు. లోపలికి ... చాలా లోపలికి నడిచిన తర్వాత నాలుగు చిన్న గదుల పెంకుటిల్లు ఎప్పటిదో పాతకాలపుది ఉంది.

"రండి!" అంటూ అతడు నన్ను తీసుకువెళ్లి ఒకచోట నిలబెట్టి లోపలికి వెళ్లాడు. లోపలినుంచి అతని కంఠస్వరం వినిపించింది. బదులుగా మరొక క్షీణస్వరం ... అస్పష్టంగా ... నన్ను గురించిన వివరాలు చెబుతున్నాడతడు.

నేను చేతి వ్రేళ్లు విరుచుకుంటూ ఉత్కంఠతో వేచి ఉన్నాను రెండు నిమిషాలసేపు.

తర్వాత అతడివతలికి వచ్చి "చెప్పాను, అమ్మతో ... అన్నట్టు అమ్మకు టాబ్లెట్లు తేవాలి!" అన్నాడు. అని కూడా కదలకుండా నిలబడ్డాడు కొన్ని క్షణాలు. తర్వాత "డబ్బుల్లేవు !" అని గొణిగాడు.

"ఎంత కావాలి?" అడిగాను నేను.


"ఇరవై ... పాతిక .." అని రెండు అంకెలూ చెప్పాడు. నేను జేబులోనుంచి మూడు వదులు తీసి ఇచ్చాను.

అతడు ముఖం చేటంత చేసుకుని "ఇప్పుడే వస్తాను, మీరు మాట్లాడుతూ ఉండండి!" అని చెప్పి వెళ్లిపోయాడు.

నేను కదిలి లోపలికి వెళ్లాను. తక్కువ వెలుతురు ... గదిలో గోడవక్కగా మంచం. అందులో ఇప్పుడు కూర్చుని ఉన్నది ఆమె.

సత్యవతి...

వచ్చినవాణ్ణి "నేన"ని వివరాలు తెలియబట్టి పక్కనే కిటికీలో ఉన్న కళ్లజోడు తీసి దారంతో ముఖానికి చుట్టుకుంది. చేతి వేళ్లతో జుట్టు.. తెల్లగా పండిన జుట్టు సవరించుకున్నట్టున్నది.



## ఏ క్యా 'ఛీస్' హై!!!

"దేవుడు సృష్టించిన పదార్థాలన్నింటిలోకీ అద్భుత రుచికరమైంది ఛీస్!" అంటారు అమెరికన్లు. బ్రెడ్‌స్లైసుల మధ్య ఛీస్ పెట్టుకుని తినకపోతే పొద్దుపొడవదు వారికి. యూరోపియన్ల దారీ అదే!

దక్షిణాత్యులకంతగా తెలీదు కానీ, ఉత్తర భారతీయులకు పనీర్‌గా ఛీస్‌పరిచితమైందే! ధనికుల ఇళ్ల బ్రేక్‌ఫాస్ట్ టేబుళ్ల మీద ఛీస్‌కు ప్రత్యేక స్థానం వుంది. ఇప్పుడు పీజా, బర్గర్ల వంటి ఫాస్ట్‌ఫుడ్‌లు తింటున్న కాలేజీ పిల్లలకు, మధ్యతరగతి వారు ఛీస్ రుచి మరుగుతున్నారు.

పెళ్లిళ్లలోనూ, ప్రత్యేక సందర్భాలలోనూ ఛీస్‌తో చేసే ఐటమ్స్ సాధారణం అయిపోయినాయి. నార్త్‌ఇండియన్ భోజనాల్లో పాలక్ పనీర్ వంటివి తిననివారు చాలా తక్కువ. ఇప్పుడు మన దేశంలో 800 కోట్ల రూపాయల ఛీస్ వ్యాపారం జరుగుతోంది. ఇప్పుడు దాదాపు అన్ని షాపులలోనూ ఛీస్ దొరుకుతోంది. ఇండియాలో అమూల్, విజయా, అవిన్, నందినీ డైరీల వాళ్లు ఛీస్‌ను తయారు చేస్తున్నారు. ఇవేగాక ఈడెమ్ అండ్ గోడా, డచ్ ఆరిజన్, ఇటాలియన్ మొజారెల్లా వంటి అనేక రకాల ఛీస్‌లు దొరుకుతున్నాయి. ఇప్పుడు అనేక రుచుల్లో, ఫ్లేవర్లలో ఛీస్‌లు దొరుకుతున్నాయి.

ఒకప్పుడు వెన్న కు ఈ స్థానం వుండేది. కానీ వెన్నలో 80 శాతం కొవ్వు వుంటే, ఛీస్‌లో 30 శాతం కొవ్వు వుంది. అందుకే ఇప్పుడు వెన్న మానేసి ఛీస్ తింటున్నారు. ఛీస్ ఇది కిలో 125 నుంచి 400 రూపాయలు కిలో దాకా వుంటుంది. మన దేశంలో ఉత్తర, పశ్చిమ భాగాల్లో ఛీస్ అమ్మకాలు విరివిగా వున్నాయి. దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో ఇంకా ఛీస్ అమ్మకాలు పుంజుకోలేదు. త్వరలో ఛీస్ మన వాకిళ్లలోకి వచ్చేరోజు ఎంతో దూరంలో లేదు.

లేవబోయింది కానీ లేవలేదు. అలాగే మంచంలో కూర్చుండిపోయింది. నన్ను కనురెప్పపాటు లేకుండా చూస్తూ, నెమ్మదిగా లో గొంతుకతో "నువ్వేనా? నువ్వేనురా?" అంటున్నది.

నేను వెళ్లి మంచం క్రిందికి పీట ఒకటి లాక్కుని కూర్చున్నాను. ఎందుకో మనసంతా దట్టమైన దిగులు తెర దిగినట్టయింది. జుట్టు తెల్లబడింది సరే, ముఖంలో కాలపురుషుని వెర్రిగీతల వలె ఆ ముడుతలు ... జవసత్వాలుడిగి శుష్కించిన శరీరం ... ఆ ఇంటి గతకాలపు వైభవం వలె ఈమె జీవితంలోనూ అన్నీ అంతమైపోయినట్టున్నాయి. ఇంత మార్పు దారుణం అనిపించింది. ఇద్దరం బంధువర్గంలోని వాళ్లమే. వరసకు నాకు అక్క అవుతుందనుకుంటాను. ఇప్పుడామెను ఇలా చూస్తుంటే ఆ కాలపురుషుని ఘోర వికృత అద్భుత విన్యాసాన్ని చూస్తున్నట్టే అనిపించింది.

ఇంతకాలం ఇంత జీవితం గడచిన తర్వాత, కాలచక్రం ఇంతగా పరిభ్రమించిన తర్వాత, ఇన్ని అనుభవాల దొంతరల తర్వాత ఈమె స్మృతి మనసు లోలోపలి పొరలలోనయితే నేమి ఇంత పచ్చగా, శుభ్రంగా ఉండడానికి కారణం ఆనాటి ఒకనాటి ఒక సాయంకాలపు అనుభవం. జీవితంలో చిన్నవీ, పెద్దవీ, బరువైనవీ ఎన్నో అనుభవాలూ అనుభూతులూ అదృశ్యమైపోయాయి. జీవితగమన వేగంలో అవన్నీ ఎటెటో చెల్లాచెదరై కనుమరుగై స్మృతికందనంత దూరం వెళ్లిపోయాయి. కానీ ఈమె తోడి ఆ అద్భుత అనుభవం మాత్రం ...

ఆమే ముందు మాట్లాడింది. అంతకు ముందు నవ్వింది. "ఏమిట్రా రాముడూ! అట్లా కూర్చుండిపోయావు మాటా పలుకూ లేకుండా!" అన్నది ముందు.

ఆ తర్వాత ఆప్యాయంగా నా చేతిని తన శుష్కించిన చేతుల్లోకి తీసుకుంది. తద్వారా భావోద్వేగాన్ని తట్టుకుంటూ కాబోలు దగ్గింది ... తర్వాత స్థిమితపడి "నిన్ను గురించి అంతా తెలుస్తూనే ఉంది ఎప్పటికప్పుడు. ఎక్కడెక్కడో పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తున్నావనీ, పేరుప్రతిష్ఠలు సంపాయించావనీ అంతా ఎవరెవరో చెబుతూనే ఉన్నారు!" అన్నది.

"నువ్వేమిటి, ఇట్లా అయిపోయావు?" అన్నాను పరమ తెలివితక్కువగా.

"ఆడదాన్నిరా నేను, మరెట్లా ఉంటాను? ఎన్నో బాధలు పడ్డాను. ఆ త్రాష్టపు మొగుడితో, పోయిన కడుపులతో, పుట్టిన పిల్లలతో, వాళ్లు పెరిగి పెద్దవాళ్లయి పెట్టిన యాతనలతో, దిగుళ్లతో చిక్కిచిక్కి ఇప్పుడిక 'విముక్తి ఎప్పుడా' అని ఎదురు చూస్తున్నాను."

నాకు భయం వేసింది ఆమె ధోరణి చూస్తే ... "అలా మాట్లాడకు!" అన్నాను. ఏమనుకున్నదో ఏమో విషయం మార్చి నన్ను గురించిన వివరాలు అడిగింది. ఎంతో ఆసక్తితో విన్నది. ప్రేమగా చూసింది.

చివరకు ఆమె కళ్లు మెరిశాయి. "ఒరే! నీకు గుర్తుందిట్రా? ఆనాడు ..." అంటూ మొదలుపెట్టింది.

నేను ఆమెను చెప్పనీయలేదు. "అదేనా? ఆనాడు సాయంకాలం ..." అంటూ అడ్డుపడ్డాను.

"అదే ... అదే...!" అన్నదామె ఉద్వేగంతో కంపించిపోతూ.

"ఎందుకు గుర్తుండదూ? ఎట్లా మరిచిపోతాము చెప్పు? ఆ విషయం గుర్తొస్తే నువ్వూ, నువ్వు గుర్తొస్తే ఆనాటి విషయమూ ... ఎన్ని వేలసార్లు..." అంటూ ఉండగా నా గొంతు స్వల్పంగా కంపించింది.

కాలపురుషుడు అనునిత్యం తిప్పుతున్న మనోకాలచక్రాన్ని ఏకారణంచేత అయినా, ఏ శక్తి అయినా యాభై ఏళ్లు వెనక్కి తిప్పగలిగితే ...

***

నా కళ్లముందు మొదట నేను ...

ఏమీ తెలియని ఎనిమిది తొమ్మిదేళ్ల వయసు. అన్నిటికీ ఆశ్చర్యం ... భయం ... ఆకుపచ్చని చెట్లకు రంగురంగుల పూలెందుకు పూస్తాయి? పక్షులెలా ఎగరగలుగుతున్నాయి? చేపలకు నీళ్లల్లో ఊపిరెలా ఆడుతుంది? గ్రామఫోను ఎలా పాడుతుంది? ఇలాంటి శంకలు ... అనుమానాలు ...


తర్వాత నా కళ్లముందు సత్యవతి ... పదిహేను పదహారు సంవత్సరాల అందాల బొమ్మ. గుండ్రని ముఖం ... అందమైన వంకీల జుట్టు ... పచ్చని శరీర ఛాయ ... తీయని కంఠస్వరం ... తర్వాత ఆమె పెళ్లి ... హడావుడిగా జరిగిన పెళ్లి ... ఎవరో పెద్దవారు 'పోవడానికి' సిద్ధంగా ఉన్నారని హడావుడిగా కుదిర్చి చేసిన పెళ్లి ... అంతే. ఆ పెళ్లి తర్వాత ఆమెను నేను మళ్లీ ఎప్పుడూ చూడలేదు. ఏవో కొన్ని చేదు వార్తలు వినడం తప్ప నాకేమీ తెలియనేలేదు.

ఆనాడు ...

***

మా పితరుల గ్రామంలో సెలవులకు వచ్చి ఉన్నాము. ఎక్కువశాతం మట్టి ఇళ్లు. కొద్దిగా సంపన్నుల పెంకుటిళ్లు ... ఉప్పురిసిన గోడలు ... మట్టి ధూళితో నిండిన వీధులు ... ఊరి పక్కనే పట్నం వెళ్లే రోడ్డు ... రోడ్డువక్కన పెద్ద మర్రి చెట్టు ... చెరువు కట్ట ... వెడల్పూగా అలుగులు ... ఆ పైన ఎప్పుడూ ఏ కాలంలోనూ అమితంగా వానలు పడితే తప్ప నీళ్లు ఉండని పెద్ద చెరువు ... కట్టకు ఒకవైపున గ్రామ దేవత ... నిటారుగా మలచబడిన ఒక రాయి ... దానిముందు కొన్ని అడుగుల దూరంలో పాతబడిన మరొక రాయి ...

ఒకప్పుడు ఆ గ్రామ దేవత రాత్రిళ్లు తల



విరబోసుకుని తన భయంకరాకృతితో విశృంఖలంగా వీథుల్లో విహరిస్తూండేదట. ఆమె కెదురైన మందభాగ్యులు నెత్తురు కక్కుకుని చనిపోయేవారట. అలా కొన్నాళ్లు గడవగా, కొందరు పోగా, ఒకనాడా ఊరికి ఒక నూతన వ్యక్తి వచ్చి ఎక్కడో అరుగుమీద పడుకుని ఉండి ఆమెను చూసి, "తల్లీ! నువ్విట్లా తిరిగితే అల్పమానవులు చచ్చిపోరా భయపడి!" అన్నాడట. ఆమె హేళనగా నవ్వి వెళ్లిపోయిందట. ఆ మనిషి ఆమె వెనకనే వెళ్లి ఆ విగ్రహం ముందు ఆమె మళ్లీ ఎక్కడికీ కదలిరాకుండా ఒక రాయి పాతి దిగ్బంధం చేశాడట.

ఆనాడు ఇవన్నీ చూస్తూ సత్యవతి ముందూ, వెనక నేనూ రోడ్డు దాటి గ్రామ దేవత బొమ్మను దాటి, మర్రిచెట్టు క్రిందుగా అలుగులమీదికి చేరి అక్కడ కాస్సేపు తిష్ఠవేశాము.... వెంట తెచ్చుకున్నదేదో ఆరగిస్తూ.

ఆ తర్వాత కట్ట దిగి చెరువులోకి కొంత దూరం నడిచి వెళ్లాము. కనుచూపు మేర అంతా నిర్జలమైన చెరువే ... నీటి చుక్క కూడా ఎక్కడా లేదు. అవతల దృష్టి కాననంత దూరంలో ఏ ఊళ్లున్నాయో తెలియదు. అక్కడ కాస్సేపు నిలబడ్డాము. కాస్సేపే నిలబడ్డాము. అంతలో ఒక వింత ... ఉన్నట్టుండి చీకటిపడింది. ఆ విషయం మాకు తెలియనేలేదు. తెలిసేసరికి లిప్తల వ్యవధిలో చీకటి చిక్కగా ఘనీభవించింది. ఎదురుగా చుట్టూనూ అంతా భయంకరమైన అంధకారం ... ఆకాశమెక్కడో, నేల ఎక్కడో, మేమెక్కడ ఉన్నామో ఏమీ తెలియలేదు. అకస్మాత్తుగా ఒకరి చెయ్యి మరొకరం పట్టుకుని నిలబడిపోయాము.

సత్యవతి గడగడ వణికిపోతూ "పదరా ... పదపద ... తొందరగా వెళ్లిపోదాం!" అంటూ నా చెయ్యి పట్టుకుని వెనుదిరిగి అడుగులు వేసింది. నేనూ నిలువెల్లా కంపించిపోతూ ముందుకు నడిచాను. ఆశ్చర్యకరంగా అట్లా నడుస్తూనే ఉన్నాం ఇద్దరమూ ... ఎంతసేపటికీ చెరువు గట్టు కానీ, అలుగులు కానీ రాలేదు. సత్యవతి నా చెయ్యి వదలకుండా మరో పక్కకు నడిచింది. మళ్లీ నడిచాము. చాలాసేపు నడుస్తూనే ఉండిపోయాము. మరోపక్కకు తిరిగి మళ్లీ నడిచాము ... ఈసారి వేగంగా ... గాలి స్తంభించింది. ఆకాశంలో చుక్కలు కూడా లేవు ... అంతటా కాటుక పేర్చినట్టు ... ఉన్నట్టుండి గుడ్డివాళ్లమైపోయినట్టు.

నేను ఏడుపు మొదలుపెట్టాను. సత్యవతి నన్ను దగ్గరికి పొదువుకుని కొన్నిక్షణాలు ఏమీ తోచనిదానిలా నిలబడింది. ఆ తర్వాత మళ్లీ నడక ప్రారంభించాము. ఎంతసేపటికీ వెలుతురు లేశమైనా కనబడలేదు. చుట్టూ మరింతగా చీకటి తాళ్లు పెనవేసుకుంటున్నట్టు అనిపించింది. ఊపిరాడటం కష్టమైంది. అంతలో సత్యవతికీ ఏడుపు వచ్చింది. పెద్దగా ఏడుస్తూ కేకలు పెట్టింది. అర్థం లేని కేకలు ప్రాణభయంతో గడ్డకట్టుకుపోయి వెలువడుతున్న శబ్దాలు ... అరుస్తూ ఏడుస్తూ తడబడే కాళ్లతో ఇంకా నడుస్తూనే ఉన్నాము. నడుస్తూనే ఉన్నాము ... నడుస్తూనే ఉన్నాము ... ఎంత సమయం గడిచిందో తెలియదు. కొన్ని క్షణాలు అలా గడిస్తే ఇద్దరం కూలబడిపోవడం ఖాయం అనిపించింది.

అప్పుడు వెనకనుంచి అతి చల్లని, అద్భుతమైన కంఠస్వరం వినిపించింది.

"ఎవర్రా మీరు? ఎందుకున్నారిక్కడ?"

ఇద్దరమూ అదిరిపడి "ఎవరు? ఎవరు?" అని అరిచాము.

"నే నెవరయితే మీ కెందుకు? మీ రెందుకొచ్చారిక్కడికి? అది చెప్పండి ముందు!"

సత్యవతి వణికిపోతూ, "ఊరికే వచ్చాము. చీకటి పడింది. దోవ తెలియలేదు!" అంటున్నది.

సన్నటి, మెత్తటి నవ్వు.

"మంచివాళ్లే ఇద్దరూ ... పదండి!"

మా ఇద్దరి భుజాలమీదా రెండు మృదువైన హస్తాలు పడ్డాయి.

"ఊఁ... నడవండి!"

ముందుకు అడుగులు వేశాము. పది అడుగులు కూడా వేయలేదు. అలుగులు ... దాటి రోడ్డుమీదికి వచ్చాము. రోడ్డు దాటాము. అవతల ఇళ్లు ... ఇళ్లల్లో వెలుతురు.

"ఊఁ... ఇక వెళ్లండి, భయం లేదు!" అని మళ్లీ ఆ కంఠస్వరం.

సత్యవతి వెనుదిరిగి "మీరెవరు?" అని అడిగింది.

"మీకెందుకు ఆ వివరం? వెనక్కి చూడకుండా వెళ్లిపొండి!" ఈ మాటలు పై నుంచి ...

"మీరెక్కడుంటారు? ఈ ఊరు కాదా?"

"మీ కనవసరం అన్నానా? పొండి పొండి!" ఈ మాటలు మరింత పైనుంచి ...

"మీరెవరు అసలు?" సత్యవతి వదలలేదు.

"నోరు మూసుకుని వెళ్లండి ఇళ్లకు ... మాటాడవద్దు.... అంతే!"

ఈసారి ఆ కంఠస్వరం పైన ... ఎక్కడో ... ఆకాశంలోనుంచి వినపడింది కాస్త కటువుగా. ఇద్దరం వణికిపోతూ పరుగెత్తాము. ఇంటికి చేరేసరికి పెట్రోమాక్స్ లైట్లు సిద్ధం చేసుకుని మమ్మల్ని వెదికేందుకు బయలుదేరుతున్నారు కొందరు పెద్దలు.

***

సత్యవతి ఇప్పుడు నవ్వుతున్నది.

"అప్పుడు భలే దెబ్బలు పడ్డాయి ఇద్దరికీ ... పొనకాలు తాతయ్య నన్ను తాడు తీసుకుని మరీ చావగొట్టాడు, గుర్తుందా? నీకు పడిన దెబ్బలు కొంచెమే! నిన్ను వెంట తీసుకెళ్లినందుకు నాకు బాగా వడ్డించారులే!" అంటూ కళ్లనీళ్లతో నవ్వింది.

